www.quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 183 | సోమవారం, మార్చి 25 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# మాస్కో మారణహోమం 150కి చేరిన మృతులు

### నలుగురు ముష్కరులు సహా 11 మంది అరెస్ట్

### రష్యా బ్యాండ్ పిక్‌నిక్ సంగీత కచేరీపై ఉగ్రదాడి పేలుళ్లకు బాధ్యతవహిస్తూ ఐఎస్ఐఎస్-కే ప్రకటన

**న్యూఢిల్లీ క్విక్ టుడే :** రష్యా రాజధాని మాస్కోలో శుక్రవారం రాత్రి సంగీత కచేరీపై జరిగిన ఉగ్రదాడిలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. రష్యా చరిత్రలోనే అతిపెద్ద ఉగ్రదాడిగా దీనిని పుతిన్ అభివర్ణించారు. ఈ మారణహోమం తమ పనేనని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ అఫ్ఘనిస్థాన్ శాఖ ప్రకటించింది. అయితే, ఉగ్రవాదులకు ఉక్రెయిన్‌తో సంబంధాలున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆరోపించారు. కానీ, ఈ ఆరోపణలను కీవ్ తీవ్రంగా ఖండించింది. అమెరికా సైతం ఇందుకు ఎలాంటి ఆధారాల్లేవని తెలిపింది.రష్యా రాజధాని మాస్కో శుక్రవారం జరిగిన మారణకాండలో మృతుల సంఖ్య 150 దాటింది. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకూ 150 మంది చనిపోయారని, క్షతగాత్రుల సంఖ్య 200 దాటిందని తెలిపారు. క్రాకస్ సిటీ హాలులో రష్యాకు చెందిన ప్రముఖ బ్యాండ్ పిక్‌నిక్ ఈవెంట్ జరుగుతుండగా.. సాయుధులైన దుండుగులు నరమేధానికి తెగబడిన విషయం తెలిసిందే. తొలుత బాంబుపేలుళ్లకు పాల్పడిన ముష్కరులు.. ఆ తర్వాత కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న నలుగురు సహా 11 మందిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి.ఇక, ఈ దాడి వెనుక ఉక్రెయిన్ హస్తం ఉన్నట్టు రష్యా భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.




ఉక్రెయిన్‌తో కాంటాక్ట్ అయిన దుండగులు.. ఆ దేశం సహకారంతోనే సరిహద్దుల నుంచి దేశంలోకి చొరబడ్డారని ఫెడరల్ సెక్యూరిటీ బ్యూరో ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. తమకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు లేవని అమెరికా తెలిపింది. కాగా, ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించుకుంది. ఉగ్రదాడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా స్పందించారు. ఈ ఘటనను అనాగరిక చర్యగా అభివర్ణించిన ఆయన, దీనికి బాధ్యులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఒకరోజు సంతాపదినం పాటించాలని పుతిన్ పిలుపునిచ్చారు.'రక్తపాతం సృష్టించిన ఉగ్రవాద చర్యకు సంబంధించి నేను ఇవాళ మీతో మాట్లాడుతున్నాను.. ఈ ఘటనలో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

# రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్

### ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు

### తగ్గనున్న ఇంటి నిర్మాణ ఖర్చులు



**హైదరాబాద్ క్విక్ టుడే :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టేవారికి రేవంత్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి వాగులు, నదులు, ఉప నదుల నుంచి ఫ్రీగా ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఎలాంటి ట్యాక్స్‌లు కట్టకుండా కావాల్సినంత ఇసుకను గృహ నిర్మాణ అవసరాలకు తీసుకెళ్లవచ్చు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.గ్రామీణ ప్రాంతాల్లో సొంతిళ్లు నిర్మించుకునేవారికి గుడ్‌న్యూస్. ఇక నుంచి మీరు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఈ మేరకు రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొంత అవసరాలకు, ఇళ్ల పథకానికి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు గనులశాఖ ముఖ్యకార్యదర్శి బెన్హర్ మహేశ్‌దత్ ఎక్కా శనివారం (మార్చి 23) రాత్రి ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఇసుక తవ్వకాల నిబంధనలు-2015ను అమలు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు.ప్రజలు తమ సొంతింటి నిర్మాణానికి, ప్రభుత్వ గృహనిర్మాణ పథకాలకు సమీపంలోని వాగుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లే వెసులుబాటు ఉంది. అయితే 'శ్యాండ్ ట్యాక్సీ' విధానం అమల్లో ఉన్న నల్గొండ తదితర జిల్లాల్లో ఈ వెసులుబాటు ప్రస్తుతం అమలు కావడం లేదు. ప్రజలు తమ సొంత అవసరాలకు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో ఇసుక తీసుకెళ్తుంటే పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు అడ్డుకొని ఫైన్‌లు విధిస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో తాజాగా స్పందించిన రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో నదులు, ఉపనదులు, వాగుల నుంచి స్థానిక ప్రజలు సీనరేజి రుసుం కట్టకుండానే ఇసుకను ఫ్రీగా తీసుకెళ్లవచ్చునని తెలిపింది. ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే మాత్రం చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్లకు స్పష్టం చేసింది. దాంతో గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టే పేదలకు గృహనిర్మాణ ఖర్చులు తగ్గనున్నాయి.

# యూట్యూబ్ ఛానళ్లకు కేటీఆర్ వార్నింగ్

### తప్పుడు వార్తలు ప్రసారం చేస్తే క్రిమినల్ చర్యలు

### న్యాయపరంగా ఎదుర్కొంటామన్న కేటీఆర్



**హైదరాబాద్ క్విక్ టుడే :** తమ ప్రతిష్ఠకు భంగం కలిగేలా వార్తలు ప్రసారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యూట్యూబ్ ఛానెల్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలకు నోటీసులు పంపామని.. యూట్యూబ్ ఛానెళ్లకు కూడా పరువునష్టం నోటీసులు పంపుతామని వార్నింగ్ ఇచ్చారు.యూట్యూబ్ ఛానళ్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రతిష్ఠకు భంగం కలిగేలా కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు వార్తలు ప్రసారం చేస్తున్నాయన్నారు. వ్యక్తిగతంగా.. పార్టీని దెబ్బతీయాలనే కుట్రతో ఇదందా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.'బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని ఏలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తంబ్‌నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయి. గుడ్డి వ్యతిరేకత వలనో.. లేదా అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడో ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్‌న్యూస్‌లను ప్రచారం చేస్తున్నాయి.ఇది వ్యక్తిగతంగా నాతోపాటు, మా పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నాము. కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నాము. గతంలో మాపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైనా న్యాయపరమైన చర్యలు ప్రారంభించాము. ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటాం.అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన తంబునెల్స్‌తో వార్తల పేరిట ప్రాపగండకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైనా పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటాము. దీంతోపాటు ఆయా యూట్యూబ్ ఛానళ్లను నిషేధించాలని యూట్యూబ్‌కి అధికారికంగా ఫిర్యాదు కూడా చేస్తాం. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానళ్లు చట్ట ప్రకారం తగిన శిక్షకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం.' అని కేటీఆర్ ట్వీట్ చేసారు.

## 46 మందితో కాంగ్రెస్ నాలుగో జాబితా..



**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ 46 మందితో కూడిన మరో జాబితాను శనివారం రాత్రి విడుదల చేసింది. ఇందులో అసోం, అండమాన్ నికోబర్ దీవులు, ఛత్తీస్‌గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సహ పలు రాష్ట్రాలు ఉన్నాయి. యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్‌ను మరోసారి ప్రధాని మోడీపై పోటీకి దించింది. వారణాసి నియోజకవర్గం నుంచి అజయ్ రాయ్ ఇప్పటివరకు రెండుసార్లు మోడీపై పోటీ చేయగా, రెండుసార్లు కూడా ఘోర ఓటమిని చవిచూశారు.లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు సంబంధించిన నాలుగో జాబితాను కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రకటించింది. మొత్తం 46 మంది అభ్యర్థులతో నాలుగో జాబితా ప్రచురించగా.. వీరిలో మధ్యప్రదేశ్ మాజీ సీఎం డిగ్గీ రాజాతో పాటు వారణాసిలో మోదీ ప్రత్యర్ధి ఉన్నారు. వారణాసిలో కాంగ్రెస్ అభ్యర్తిగా ఉత్తర్ ప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు అజయ్ రాయ్, సహరాన్‌పూర్ నుంచి ఇమ్రాన్ మసూద్, హరిద్వార్ నుంచి ఉత్తరాఖండ్ మాజీ సీఎం హరీశ్ రావత్ తనయుడు వీరేందర్ రావత్‌లకు కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. అలాగే, తమిళనాడులోని శివగంగైన నుంచి సీనియర్ నేత చిదంబరం తనయుడు కార్తీ, విరుద్‌నగర్ నుంచి మాణికం ఠాగూర్‌లను పోటీకి నిలిపింది.వారణాసి నుంచి ప్రధాని నరేంద్రమోదీపై అజయ్ రాయ్ పోటీ చేయడం ఇది మూడోసారి. గత బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన డానిశ్ అలీకి కూడా టిక్కెట్ దక్కింది. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ నుంచి పీఎల్ పూనియా తనయుడు తనుజా పూనియా, జమ్మూ కశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌పై చౌదరి లాల్ సింగ్, జమ్ము నుంచి జమ్మూ కశ్మీర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ్ భల్లా అభ్యర్థిత్వం ఖరారు చేసింది.

## నేడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ క్విక్ టుడే :** తెలంగాణలో లోక్ సభ స్థానాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు సంబంధించి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మే 13వ తేదీన రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది. జూన్ నాలుగోతేదీన ఫలితాలు విడుదలవుతా యి. వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యో గులు, కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలు కల్పించారు. ఆరోజును వేతనంతో కూడి సెలవుగా తెలంగాణ కార్మిక శాఖ ప్రకటించింది. తెలంగాణ కర్మాగారాలు, దుకాణాలు, ప్రజాప్రాతినిధ్య చట్టం, సముదాయాల చట్టాల కింద సెలవు ప్రకటిస్తూ కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కౌముదిని ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చేనెల 18వ తేదీన నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరితేదీ 25. 26వ తేదీన నామినేషన్ల పరిశీలనకాగా, ఉపసంహరణకు 29వ తేదీ చివరితేదీగా ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకటించారు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

## 5 రోజుల పాటు పెరగనున్న ఎండలు

**హైదరాబాద్ క్విక్ టుడే :** గత వారం రోజులుగా కాస్త చల్లబడిన సూర్యుడు నేటి నుంచి మళ్లీ తన ప్రతాపాన్ని చూపించనున్నాడు. తెలంగాణలో పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నేటి నుంచి 5 రోజులపాటు ఉష్ణోగ్రతలు పెరుగాతాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.తెలంగాణలో మ్నెన్నటి వరకు అకాల వర్షాల కారణంగా చల్లటి వాతావరణం ప్రజలకు ఉపశమనం కలిగించింది. బంగాళాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురవగా.. వారం రోజుల పాటు ఎండలు తగ్గుముఖం పట్టాయి. అయితే భానుడు మళ్లీ తన ప్రతాపాన్ని చూపించేందుకు రెడీ అయ్యాడు. రాష్ట్రంలో నేటి నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## కవితకు బిగుస్తున్న ఉచ్చు..



**హైదరాబాద్ క్విక్ టుడే :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటుచేసుకుంది. అయితే.. ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉండగా.. అధికారులు లోతుగా విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు ఈడీ అధికారులు. అయితే.. ఓవైపు స్కాంలో కవిత పాత్ర ఏంటీ ఎన్ని ముడుపులు ఇచ్చారు.. ఎన్ని ముడుపులు అందుకున్నారని కూపీ లాగుతుండగా.. మరోవైపు బినామీలపై కూడా ఫోకస్ పెట్టినట్టు సమాచారం.ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే అరెస్టయి ఈడీ కస్టడీలో ఉన్న కవిత విషయంలో.. ఈడీ అధికారులు మరో సంచలన నిర్ణయం తీసుకున్నాయి. మొదట 7 రోజుల కస్టడీ తర్వాత.. ఇప్పుడు మరో మూడు రోజులపాటు రిమాండ్ పొడిగించిన విషయం తెలిసిందే. అయితే.. ఓవైపు కస్టడీలో భాగంగా.. కేసు గురించి లోతుగా విచారణ చేస్తున్న ఈడీ.. మరోవైపు కవిత ఆస్తులపై ఆరా తీసే పనిలో పడింది.

# ఎలక్టోరల్ బాండ్స్ పై గులాబీ మౌనమేల?


**- దేశవ్యాప్తంగా అన్ని పార్టీల విమర్శలు**

**- ఈ అంశంపై కేసీఆర్ సైలెంట్!**

**హైదరాబాద్, క్విక్ టుడే :** ఎన్నికల బాండ్లపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అధికార బిజెపిని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. కానీ ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రంలో మొన్నటిదాకా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రశ్నించలేదు. అసలు ఆ విషయం గురించి మాట్లాడలేదు. వాస్తవానికి బిజెపికి వ్యతిరేకంగా ఏ అంశం ఉన్నా ట్విట్టర్ లేదా విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తే కేటీఆర్ సైలెంట్ అయ్యారు.. హరీష్ రావు కూడా అదే విధానాన్ని అనుసరించారు. ఇక మిగతా నాయకులు అదే సూత్రాన్ని పాటించారు. కానీ దీని వెనక అసలు విషయం వేరే ఉంది. ఎందుకంటే ఎన్నికల బాండ్ల ద్వారా భారత రాష్ట్ర సమితి కూడా లబ్ధి పొందింది కాబట్టి. ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలు పొందిన నాలుగవ అతిపెద్ద రాజకీయ పార్టీగా ఉంది కాబట్టి..ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాల్లో బిజెపి టాప్ ప్లేస్ లో కొనసాగుతోంది. కాంగ్రెస్, ఇతర పార్టీలను మినహాయిస్తే.. తెలంగాణ రాష్ట్రంలో మొన్నటిదాకా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ఎన్నికల బాండ్ల విరాళాల జాబితాలో నాలుగవ స్థానాన్ని దక్కించుకుంది. ఈ పార్టీకి మొత్తం 1,322 కోట్ల విరాళాలు వచ్చాయి. ఇందులో 663 కోట్లు అంటే 50.15 శాతం నిధులు నాలుగు రోజుల్లోనే వచ్చాయి. ఒక రోజైతే ఏకంగా 268 కోట్ల విలువైన బాండ్లు పార్టీకి సమకూరాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల సంఘానికి సమర్పించిన జాబితా ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2022, ఏప్రిల్ 12న భారత రాష్ట్ర సమితికి అందిన బాండ్ల విలువ అక్షరాల 268 కోట్లు.. ఒక్కరోజే 268 కోట్లు రావడం పట్ల రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్యమే వ్యక్తం చేస్తున్నారు. 2023 జూలై 13న 218 కోట్లు, 2022 ఏప్రిల్ 11న 92 కోట్లు, 2021 అక్టోబర్ 8న 85 కోట్లు భారత రాష్ట్ర సమితికి విరాళాలుగా వచ్చాయి. ఇవన్నీ కూడా హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ ఇచ్చినవే. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టు నిర్మాణాలు చేపడుతున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థ ద్వారా భారత రాష్ట్ర సమితికి 201 కోట్ల విలువైన బాండ్లు వచ్చాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఐటిసి, ఆర్థికపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న రహేజా, కోవిడ్ సమయంలో తీవ్ర విమర్శల పాలైన యశోద ఆసుపత్రి, సిద్దిపేట మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన రాజ్ పుష్ప ఎసెట్ వంటి సంస్థలు భారత రాష్ట్ర సమితికి బాండ్ల రూపంలో భారీగా విరాళాలు ఇచ్చాయి. ఇక క్విక్ సప్లై చైన్ ప్రైవేట్ లిమిటెడ్.. ఫ్యూచర్ గేమింగ్, మేఘా ఇంజనీరింగ్ సంస్థల తర్వాత అత్యధికంగా ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ తో ఈ సంస్థకు సంబంధాలు ఉన్నాయి. 2021-22, 2023-24 మధ్య మొత్తం 410 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను ఈ సంస్థకు కొనుగోలు చేసింది.




అయితే వాటిని కేవలం రెండు పార్టీలకు మాత్రమే ఇచ్చింది. ఆ రెండు పార్టీల్లో ఒకటి బిజెపి, మరొకటి శివసేన. తాను కొనుగోలు చేసిన 385 కోట్ల ఎన్నికల బాండ్లను బిజెపికి, మిగతా 25 కోట్ల బాండ్లను శివసేనకు ఆ సంస్థ ఇచ్చింది. క్విక్ సప్లై మాదిరి హనీ వెల్ ప్రాపర్టీస్ అనే సంస్థ కూడా రిలయన్స్ కంపెనీతో సంబంధాలు నడుపుతోంది. 2021 ఏప్రిల్ 8న మొత్తం 30 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసింది. వాటిని బిజెపికి అందజేసింది. 2021-22 సంవత్సరానికి సంబంధించి క్విక్ సప్లై సంస్థ నికరలాభంగా 21.7 కోట్లు ఆర్జించినట్టు ప్రకటించింది. కానీ ఆ ఏడాది ఆ కంపెనీ 360 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లు కొనుగోలు చేయడం విశేషం.




# లోక్‌సభ ఎన్నికల వేళ విస్తృత తనిఖీలు

**-కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో కదిలిన పోలీస్ యంత్రాంగం**

**- సరియైన పత్రాలు లేని నగదు సీజ్**

**హైదరాబాద్, క్విక్ టుడే :**
లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. డబ్బు ప్రభావంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పలు జిల్లాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. వచ్చే పోయే వాహనాల్లో ఎలాంటి అనుమానంగా కనిపించినా ఆపి మరి జల్లెడ పడుతున్నారు. లెక్కలేని నగదు, పత్రాలు కనిపిస్తే వెంటనే స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ శివారులో చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. కారులో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 2 లక్షల 50 వేల ఒక వంద రూపాయలను పోలీసులు సీజ్ చేస్తున్నారు. నల్గొండ జిల్లాలోని డిండి చెక్ పోస్టు వద్ద కూడా వాహన తనిఖీలు చేసిన పోలీసులు సరైన పత్రాలు లేని రూ.2.44 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. సూర్యాపేటలో కూడా తిరుమలగిరి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేయగా.. సరైన పత్రాలు లేని రూ. 2.51 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండలోని నార్కట్‌పల్లిలో వాహన తనిఖీల్లో సరైన పత్రాలు లేని రూ.10 లక్షలు స్వాధీనం



చేసుకున్నారుమిర్యాలగూడ రైల్వే స్టేషన్లో ఐదు కేజీల వెండి పట్టుకున్నారు. సరైన పత్రాలు లేని ప్రయాణికుడి నుంచి 5 కేజీల వెండిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొమురం భీం జిల్లాలో జైనూర్ మండలం జనగాం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ముగ్గురు వేరువేరు వ్యక్తుల నుంచి రూ.2,45,000 నగదు సీజ్ చేశారు.వాహనాల తనిఖీల్లో హవాలా డబ్బు గుట్టు రట్టు చేశారు పోలీసులు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్‌లో భారీగా హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఎస్ఓటీ టీమ్ రూ. 17.40 లక్షలు సీజ్ చేశారు. మోటర్ సైకిల్‌పై తరలిస్తున్న నగదును పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన అనంతరం కేసు నమోదు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బేగంబజార్ టాస్క్ పోర్స్ అండ్ బేగంబజార్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

వాహనాలు తనిఖీల్లో ఒక వాహనంలో 30 లక్షలు పట్టుబడ్డాయి. ఆ డబ్బుకు ఎలాంటి పత్రాలు లేని కారణంగా బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.




# 31వ తేదీన బ్యాంకులు పనిచేస్తాయి

**ముంబై :** ప్రతి ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులకు హాలీడే అనే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఈ నెల 31వ తేదీన(ఆదివారం) బ్యాంకులు తెరిచే ఉంటాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) వెల్లడించింది. దానికి కారణం ఏంటంటే.. మార్చి 31న ఈ ఏడాది ఫైనాన్షియల్ ఇయర్‌లో ఆఖరు రోజు. అందుకే అన్ని బ్యాంకు శాఖలను ఈ నెల 31 ఆదివారం నాడు తెరిచే ఉంచాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఆర్బీఐ ఆదేశాల మేరకు మార్చి 31న బ్యాంకులు తెరిచే ఉంటాయి. ఇది కాకుండా అన్ని ఏజెన్సీ బ్యాంకులు కూడా ఖాతాదారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటాయి. తద్వారా రసీదులు, చెల్లింపులకు సంబంధించిన అన్ని ప్రభుత్వ లావాదేవీలు %ఖీ%24లో నిర్వహించబడతాయని సమాచారం. ఈ నోటిఫికేషన్‌ను ఆర్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ టీఎస్ నాయర్ విడుదల చేశారు. ఈ ముఖ్యమైన తేదీలో పనిచేయడానికి ఆర్బీఐ 33 ఏజెన్సీ బ్యాంకులను నియమించింది. ఈ జాబితాలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉన్నాయి. వీటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రముఖ పేర్లతో పాటు 20 ప్రైవేట్ రంగ బ్యాంకులు ఉన్నాయి, వాటిలో హెడిఎఫ్సీ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఉన్నాయి. అదనంగా, %ణదీూ% బ్యాంక్ ఇండియా లిమిటెడ్ ఈ ఏర్పాటులో ఏకైక విదేశీ బ్యాంకుకు ప్రాతినిధ్యం




వహిస్తుంది. ఈ బ్యాంకులు మార్చి 31న పూర్తి సేవలను అందించనున్నాయి. అంతేకాదు.. మార్చి నెలాఖరున గుడ్ ఫ్రైడేతో పాటు శని, ఆదివారాల సెలవులను ఐటీ శాఖ రద్దు చేసింది. ఆయా రోజులలో బ్యాంకులతో పాటు, ఆదాయపు పన్ను శాఖ అన్ని కార్యాలయాలు కూడా మార్చి 31న తెరిచి ఉంటాయి. ఐటీ శాఖ మార్చి 29, 30 , 31 మూడు రోజులూ పని చేస్తుంది. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆ శాఖ ఈ కీలక నిర్ణయం ప్రకటించింది.

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# జైలు నుంచి పాలన సాధ్యమేనా

**- మద్యం కేసులో కేజ్రీవాల్ అరెస్టు**
**- జైలు నుంచి కొనసాగించనున్న పాలన**



**న్యూఢిల్లీ :** మద్యం పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు. గురువారం సాయంత్రం సమయంలో సీఎం నివాసంలో ఈడీ బృందం ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించి ంది. సీఎం పదవిలో కొనసాగుతుండగా అరెస్ట్ అయిన తొలి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. . ఎన్డీయేయేతర పక్షాలన్నీ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును తీవ్రంగా ఖండించాయి. అయితే, ఢిల్లీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అతిషి మాట్లాడు తూ.. కేజ్రీవాలే ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉంటారు. అవసరమైతే జైలు నుంచి ప్రభుత్వాన్ని నడగలరని చెప్పారు. ఇది సాధ్యమేనా ? చట్టం ఏం చెబుతోంది ?ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేసే అవకాశం కనిపించడం లేదు. ఆయన జైలు నుంచే పరిపాలన చేస్తారని ఆప్ వర్గాలు ప్రకటించాయి. సీఎం పదవిలో ఉంటూ అరెస్టయిన మొదటి వ్యక్తిగా అరవింద్ కేజ్రీవాల్ నిలిచారు. గతంలో బీహార్ సీఎంగా ఉన్నప్పుడు లాలూప్రసాద్‌పై అరెస్టు వారెంట్ జారీ అయ్యింది. అయితే ఆయన సీఎం పదవికి రాజీనామా చేసి తన భార్య రబ్రిదేవికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల అరెస్టయిన హేమంత్ సోరెన్ కూడా అరెస్టుకు ముందు సీఎం పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు సీఎంగా ఉన్నప్పుడే జయలలితకు శిక్ష పడింది. దీంతో ఆమె సీఎం పదవిని కోల్పోయారు. చట్టప్రకారం శిక్ష పడ్డాక పదవిని కోల్పోతారు. జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం అనేది ఇబ్బ ందికరమైన విషయమే అయినా.. ముఖ్యమం త్రిని జైలు నుంచి పాలన చేయొద్దని అడ్డుకునే చట్టం, నియమం ఏదీ లేదు. అయితే, జైలుకు వెళితే.. జైలులో నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఎవరైనా జైలుకు వెళితే రాజీనామా చేయాల్సి ఉంటుం దని ఎక్కడా పేర్కొనలేదు. చట్టం ప్రకారం.. ముఖ్యమంత్రి ఏదోఒక కేసులో దోషిగా తేలితేనే ఆయనపై అనర్హత వేటు పడుతుంది. అరవింద్ కేజ్రీవాల్ కేసులో ఎలాంటి శిక్షపడలేదు. ఒకవేళ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేసినా ఎమ్మెల్యేగా కొనసాగుతారు. చట్టం ప్రకా రం.. క్రిమినల్ కేసులో రెండేళ్లు, అంతకంటే ఎక్కువ శిక్షపడిన ఎమ్మెల్యే, ఎంపీపై అనర్హత వేటు పడుతుంది. కేజ్రీవాల్ సీఎంగా రాజీనా మా చేయరని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్, మంత్రి అతిషితో పాటు పలువురు ఆప్ నేతలు చెబుతున్నారు. జైలులో ప్రతిదీ క్రమపద్ధతిలో జరుగుతుంది. జైలు నియమాల ప్రకారం.. జైలులో ఉన్న ప్రతిఒక్కరు తన బంధువులు, స్నేహితులను వారానికి రెండు సార్లు కలిసే అవకాశం ఉంటుంది. జైలులో ఉన్నంతకాలం కోర్టు ఆదేశాలపైనే వ్యక్తి కార్య కలాపాలు కొనసాగుతాయి. తన న్యాయవాది ద్వారా ఏదైనా చట్టపరమైన పత్రంపై సంతకం చేయొచ్చు. కానీ, ఏదైనా ప్రభుత్వ పత్రంలో సంతకం చేయడానికి కోర్టు అనుమతి తప్పనిసరకేజ్రీవాల్ కు న్యాయపరమైన ఊరట లభించకపోతే జైలులోనే ఉండాల్సి వస్తుంది. సీఎంగా పరిపాలన చేయవచ్చు. అయితే నైతిక పరంగా అయితే అది కరెక్ట్ కాదు.అందుకే గతంలో అరెస్ట్ కావాల్సిన వారు ముందుగానే రాజీనామా చేశారు. అసలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నేతను అరెస్టు చేయవచ్చా అంటే.. చట్టపరమైన అడ్డంకులేమీ లేవని.. రాజ్యాంగపరమైన రక్షణ ఏదీ లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిని మాత్రమే పదవిలో ఉన్నప్పుడు అరెస్టు చేయడానికి వీలు లేదు. ఆర్టికల్ 361 ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు అధికార విధులకు సంబంధించి కోర్టులకు జవాబుదారీగా ఉండరు. కానీ, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఈ రక్షణ ఉండదు. చట్టం ముందు అందరూ సమానమే అనేది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రికి కూడా వర్తిస్తుంది. కాబట్టి, ముఖ్యమంత్రిని అరెస్టు చేయడానికి చట్టపరంగా అవకాశం ఉందని న్యాయనిపుణులు చెప్తున్నారు.కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయకపోతే ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నమవనున్నాయనే పరిస్థితులపై కేంద్ర హోంమంత్రిత్వశాఖ పరిశీలిస్తోంది. గతంలో ముఖ్యమంత్రులు జైలు నుంచి బాధ్యతలు చేపట్టిన సందర్భం లేదని తెలిపారు. జైలు నిబంధనల్లో అలాంటి ప్రస్తావన లేదని, జైలులో ప్రతిదీ మాన్యువల్ ప్రకారం జరుగుతుందని ఆయన వివరించారు. కాగా ఆప్ కీలక నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ప్రస్తుతం జైలులోనే ఉన్నారు. ఆయన అరెస్టు అయిన తర్వాత డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీలో ప్రజా ప్రభుత్వమే ఉన్నప్పటికీ.. అధికారాలు పరిమితం. ప్రతీ విషయంలోనూ ఎల్జీ తీసుకునే నిర్ణయం కీలకం. ఇప్పుడు ఎల్జీ ఏం చేస్తారన్నది ఆసక్తికరం.

# వాకర్స్‌తో కలిసి ప్రచారం నిర్వహించిన రాగిడి లక్ష్మారెడ్డి





**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శాంతివనం పార్కు, నందనవనం పార్కులలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలని, వ్యాయామం మానవుడి సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతుందని అన్నారు. పోటీ ప్రపంచంలో బిజీ అయిపోయిన మనిషికి వ్యాయామం మంచి ఆరోగ్యానికి దోహద పడుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. కాలి నడకతో మనిషి దేహం ఫిట్ గా అవుతుందని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ బీఆర్ఎస్ కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.వాకర్స్ తో మాట్లాడుతూ, వారిని ఉత్సాహపరుస్తూ రాగిడి లక్ష్మారెడ్డి తాను గెలిస్తే మల్కాజిగిరిని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ మహా నగరంతో పాటు రాష్టంలోని అన్ని మున్సిపాలిటీలలో అర్బన్ లంగ్ స్పేస్,పార్కులను అద్భుతంగా అభివృద్ధి చేశారని కేసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ కు ఓటు వేయాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హోళీ..వసంతాగమన సూచిక !

తిరుమల,మార్చి23(ఆర్ఎన్):ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహూ.. కుహూ.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ..

# సీనియర్ పాత్రికేయుడు మందపాటి జగన్నాథ రాజు మృతి



**క్విక్ టు డే న్యూస్.. మణుగూరు మార్చి 24 :** మణుగూరు మండలానికి సుధీర్ఘ కాలం పాటు పాత్రికేయ వృత్తి లో సేవలందించిన మందపాటి జగన్నాథ రాజు మృతి అనారోగ్యంతో మృతి చెం దారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో మంచానికి పరిమితై చికిత్స చేయించుకుంటున్న క్రమంలో శరీరంలో ముఖ్యమైన అవయవాలు దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించారని తెలిసి అందుకు కావలసిన వైద్య చికిత్సల కోసం డబ్బులు అందుబాటులో లేకపోవ డంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక పోయారని తెలుసుకున్న స్థానిక విలేకరులు, అధికారులు అనధికారులు, రాజకీయ నాయకులు మిత్రులు వారికి తోచిన ఆర్థిక సాయం అందించారు. అయినప్పటికీని రాజును బతికించుకోలేక పోయామని ప్రతి ఒక్కరు బాధను వ్యక్తం చేశారు. మందపాటి జగన్నాథరాజు అదివారం అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు . జగన్నాథ రాజు ఆకస్మిక మరణం బాధాకరమని పలువురు పాత్రికేయులు సంతాపం తెలిపారు. జగన్నాథ రాజు మృతి పత్రికా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సీనియర్ పాత్రికేయుడు జగనాథరాజు కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, సాయం అందేలా స్థానిక శాసనసభ్యులు సంబంధిత అధికారులకు పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హెూలీ శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత




**బూర్గంపాడు మార్చి 24. క్విక్ టుడే న్యూస్ :** పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు, బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఆదివారం హెూలీ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి అనేక రంగులతో సింగారించునే సమయంలో ఆదే వసంతోత్సవం హెూలీ పర్వదినం అని హెూలీ పండుగ అందరి జీవితాల్లో ఆనంద పరిమళాలను సుఖ సంతోషా శాంతి సౌభాగ్య విజయాలను నింపాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజలు హెూలీ పండుగ రోజు సహజ సిద్ధం రంగులను వాడుతూ అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆమె కోరారు.

# కాంగ్రెస్ కి సరైనోడు.. యువ నాయకుడు

## సూర్యన్న నమ్మినబంటు.. పినపాకలో కాంగ్రెస్ వెలుగురేఖ విమర్శలే తన విజయ సూచికగా అచ్చ నవీన్ ప్రయాణం



**పినపాక మార్చి 24, క్విక్ టుడే న్యూస్ :** పినపాక నియోజకవర్గం సోషల్ మీడియా లో ముఖ్య పాత్ర పోసించి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జరగబోయే ప్రజా సంక్షేమ పథకాలను ప్రతినిత్యం వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా, 2018 నుంచి కాంగ్రెస్ పార్టీ గెలుపే ఊపిరిగా పనిచేసి,తన తోటి యువకులను కలుపుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అవాహన చేసుకుని పయనం సాగించిన అచ్చ నవీన్ ను రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర స్టేట్ కాంగ్రెస్ యూత్ కో ఆర్డినేటర్ గా 2023 లో నియమించి సముచిత స్థానం కల్పించింది. ఫలితంగా 2023 తెలంగాణ సాధారణ ఎన్నికల్లో పినపాక మండలంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని యువతను ముందుండి నడిపించి, పాయం వెంకటేశ్వర్లు గెలుపులో విశేష కృషి చేశారు. మంత్రి సీతక్క కొడుకు ధనసరి సూర్య కు చేదోడువాదోడుగా ఉంటూ, సూర్య సహకారంతో పినపాక మండలంలోని అనేక పలు బాధిత కుటుంబాలకు, అభాగ్యులకు నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అచ్చ నవీన్ రాజకీయ సేవలను వినియోగించుకునేందుకు గౌరవంగా 2024-మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సోషల్ మీడియా యూత్ ఇంచార్జ్ గా నియమించి కాంగ్రెస్ అగ్రనాయకత్వం అచ్చా నవీన్ పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించింది. లోక్ సభ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ఇప్పటికే తన కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసుకుని , పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నారు.. రానున్న రోజుల్లో అచ్చా నవీన్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు వరించే అవకాశం ఉందంటూ భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా చర్చ ఊపందుకుంది..

# హెూలీ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్విక్ టుడే న్యూస్ (ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంతో



పండుగను జరుపుకోవాలని ఆమె చెప్పారు. ఈ రంగుల హెూళీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలని చెప్పారు. హెూళీ ఆడిన తర్వాత కాలువలు, చెరువులు, నదులు వాగులు, వంకలకు ఈతకు వెళ్ళద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని కలెక్టర్ సూచించారు.

# బీఆర్ఎస్‌కు మరో బిగ్‌షాక్

**- మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి రాజీనామా**
**- అదే బాటలో మరికొందరు ముఖ్య నాయకులు**
**-బీజేపీలో చేరే అవకాశం?**

బీఆర్ ఎస్ పార్టీని ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు వీడుతున్న క్రమంలో మరో బిగ్‌షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి కూడా బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు.. బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ఆయన తన రాజీనామా పత్రాన్ని పంపించారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించిన రోజే మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి తన రాజీనామా పత్రాన్ని పంపించడం గుర్తుంచుకోవలసిన విషయం. నల్లగొండ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను ప్రకటించాలని మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి బి ఆర్ఎస్ అధిష్టానాన్ని కోరారు. బీఆర్ఎస్ అధిష్టానం సైతం చిన్నపరెడ్డిని నలగొండ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడానికి సమంజసం అని భావించింది. కానీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి బిజెపిలోకి వెళ్తున్నట్టు ప్రచారం జరగడంతో చిన్నపరెడ్డి పేరును పక్కన పెట్టింది. తేరా చిన్నపరెడ్డి తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ప్రకటించనిప్పటికీ అధిష్టానం పట్టించుకోలేదు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తన అన్న కంచర్ల కృష్ణారెడ్డికి టికెట్ కావాలని పట్టుబట్టడంతో, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అండదండలు ఉండడంతో బీఆర్ఎస్ అధిష్టానం దిగివచ్చి కంచర్ల కృష్ణారెడ్డి పేరును ప్రకటించింది.



శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి మొదట్లో నల్లగొండ టికెట్ తనకు కావాలని అధిష్టానాన్ని కోరారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే లు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యతిరేకించడంతో బీఆర్ఎస్ పార్లమెంట్ టికెట్ తనకు రాదని భావించి కాంగ్రెస్ పార్టీలోకి పోవడానికి చర్చలు సైతం కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించడంతో భువనగిరి టికెట్ ఇచ్చిన తాను పార్టీలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీ 15 రోజుల క్రితమే హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని నలగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. అయినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి బిజెపి పార్టీలోకి వస్తారని చర్చ జరగడం ఎంపీ టికెట్ సైతం ఇస్తారని చర్చ కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి ప్రకటించడంతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నాయకులు రాజీనామా చేయాలని ఆలోచనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. చిన్నపరెడ్డి బిజెపి పార్టీలోకి వెళ్తున్నాడని చర్చ కొనసాగుతుంది. అయితే ఆ పార్టీలోకి వెళ్లినా టికెట్ వచ్చే పరిస్థితులు లేవు. తన వ్యాపారాలను కొనసాగించడానికి బీజేపీలోకి వెళ్లడమే ఉత్తమమని ఆయన భావించినట్లు తెలుస్తోంది.

# ఇఫ్తార్ లో పాల్గొన్న లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు మార్చి,24:** జూలూరుపాడు మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పండ్లు పంపిణీ చేసి, ఇఫ్తార్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయనిఆయన అన్నారు. 30 రోజులు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని ఉపవాస దీక్ష మోక్ష సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా విద్యుత్ స్తంభం



**అన్నపురెడ్డిపల్లి మార్చి 24//**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రగణం లో బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతంలో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ స్తంభం వలన భయాందోళన చెందుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని భవాని నగర్ వాసులు మరియు ఆలయం కు విచ్చేసిన భక్తులు వాపోతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు..

# మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు - సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్



**అన్నపురెడ్డిపల్లి మార్చి 24//** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల ప్రజలకు మరియు మండల అధికారులకు ,సిబ్బందికి సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. హెూలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త రంగులతో అనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు ఈ హెూలీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు... ఈ రంగుల హెూలీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలని చెప్పారు. హెూలీ ఆడిన తర్వాత కాలువలు, చెరువులు, నదులు వాగులు, వంకలకు ఈతకు వెళ్ళద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ అన్నారు.

# కోటమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో చిన్న నాటి స్కూల్ హెడ్ మాష్టర్ బత్తుల వెంకటేశ్వర్లు



**ములకలపల్లి మార్చి 24 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకల పల్లి మండలం నరసాపురం గ్రామంలో కోటమ్మ తల్లి సన్నిధిలో అమ్మవారిని దర్శించుకున్న సుఖ సంతోషాలతో కుటుంబంతో కలిసిమరియు లక్ష్మి దంపతుల ఆలయం లో పూజ కార్య క్రమాలు నిర్వహించుకుని మొక్కు లు చెలించుకుని అమ్మవారిని సమేతంగా కోటమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. అయితే ఈ సందర్భంగా అయితే ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేసే నరసాపురం గ్రామంలో చిన్న నాట్టి స్టూడెంట్స్ ని కలిసి వాళ్ళ స్టూడెంట్స్ అందరినీ పలకరించి అందరూ మంచిగా ఉన్నారని పలకరిస్తూ ముచ్చట్లాడుతూ తన చేసిన స్కూల్లో హెడ్మాస్టర్ గా పనిచేసిన చాలా సంతోషంగా ఉందని సంతోషపడ్డారు.

# ములకలపల్లినుంచి పాదయాత్రగావచ్చి జీసస్ ని దర్శించుకున్న కాంగ్రెస్లిపార్టీ ఎస్సిసెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి.రవి




**ములకలపల్లి మార్చి 24 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజ కవర్గం ములకలపల్లి మండలం ములకలపల్లి నుంచి ఈరోజు పాదయాత్రగా నడిచివచ్చి కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ కార్మెల్ గిరి మండపంవద్ద ములకలపల్లి మండల ప్రజలు ఎప్పుడు సంఖసంతోషాలతో ఉండాలని జీసస్ ని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి

# ఎన్నికలు కోడ్ అయితే మాకేంటి..!!!

**బెల్ట్ షాపులు బంద్ చేస్తారా? చేయమను.....!!!**
**మద్యం సిండికేట్ల హవా.....!!!**
**ఎక్కడపడితే అక్కడ ... తాగినోడుకి తాగినంత...**
**కిరాణా షాపుల్లోనూ కావాల్సిన బ్రాండ్లు..**
**ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు**
**చోద్యం చూస్తున్న అధికారులు...**





**అన్నపురెడ్డిపల్లి మార్చి 24//**
అశ్వారావుపేట నియోజకవర్గంలో అన్నపురెడ్డి పల్లి మండల వ్యాప్తంగా ఎక్కడ పడితే అక్కడ తాగినోడుకి తాగినంత మందు మస్తుగా దొరుకుతున్నది. ఎన్నికల కోడ్ అయితే మాకేంటి మా బెల్ట్ షాపులు ఎవరు బంద్ చేస్తారు? బెల్ట్ షాపులు నిర్వాహకులు మాట నవ్వులు పాలవుతున్న ఎక్సైంజ్ శాఖ. ఏ ఊర్లె చూసినా, ఏ సందులో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగులెక్క వెలుస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా వాటిని బహిరంగ విక్రయిస్తున్నారు. మండలంలో మద్యం వ్యాపారం బెల్టు షాపుల ద్వారా ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. కిరాణ షాపుల్లోనే నిత్యవసర సరుకుల మాదిరిగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారు. అధికారులు మాత్రం బెల్టుషాపుల నిర్వహణపై ఉక్కుపాదం మోపుతాయని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మండలంలో ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో మద్యం బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. ఈ విషయం ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులకు తెలిసినా పట్టనట్లు ఉంటునరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న కిరణ షాపులు, చికెన్ సెంటర్,బహిరంగ ప్రదేశాల్లో రోడ్డు కు ఇరువైపులా బెల్ట్ షాపులు ఫుల్ జోరు విశేషం.. ఏమిటంటే పోలీస్ స్టేషన్ కొద్దిపాటి దూరంలో బెల్ట్ షాపులు ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. మద్యం షాపుల్లో ఎమ్మార్పీ రేటుకు మద్యం అమ్ముతున్నప్పటికీ బెల్లు షాపుల్లో మాత్రం రేట్లను 10 నుంచి 20 శాతం పెంచి విక్రయాలు జరుపుతున్నారు. ప్రజల్లో సంబంధిత అధికారులు మద్యం బెల్టు షాపుల విషయాన్ని మరిచిపోయారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే గ్రామాల్లో మద్యం ధరలను మాత్రం ఇష్టారాజ్యంగా పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు తప్పని పరిస్థితుల్లో ధర ఎంతైనా కొనుగోలు చేసుకొని సేవించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టుషాపులను అరికట్టాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

# జూలూరుపాడు మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్ పాషా



**జూలూరుపాడు మార్చి,24:** హెూలీ పండుగ సందర్భంగా జూలూరుపాడు మండల ప్రజలకు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్ పాషా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే హెూలీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హానికరమైన రంగులను, కోడిగుడ్లను ఉపయోగించకుండా, మంచి నాణ్యమైన రంగులతో పండగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# వైరా నియోజకవర్గ ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు



**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు**

**జూలూరుపాడు మార్చి,24:** హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు అభిమానులకు అధికారులకు అనధికారుల కు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజ కవర్గ నాయకులు లకావత్ గిరిబాబు గారు హెూలీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ హెూలీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందయం అవ్వాలని రంగుల మాయమవుతూ ప్రతిక్షణం సంతోషభరితం కావాలని లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు.

# జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్ష కు అనూహ్య స్పందన



**భూర్గంపహాడ్: మార్చి, 24 .** బూర్గంపాడు మండల పరిధిలోని స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో లో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. వివిధ కాలేజీల్లో చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు కాలేజీల విద్యార్థులు 63 మంది ఈ మోడల్ పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. బి.ఎన్.ఆర్ ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించి మారుమూల ప్రాంత విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు బి.ఎన్.ఆర్ సార్ ని ఎంతగానో కొనియాడారు, ఈ మోడల్ పరీక్షకు అధిక సంఖ్యలో బైపిసి గ్రూపు విద్యార్థినులు హాజరయ్యారు ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభ ను ప్రోత్సహించేందుకు ఈ మోడల్ పరీక్షలు నిర్వహించామన్నారు ఎంసెట్ పరీక్ష రాసే గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులకు మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టులలో మరింత పట్టు సాధించేలా ఈ పరీక్ష ఉపయోగ పడుతుందని తెలియజేశారు ఇంకా ఎంసెట్ కోచింగ్ తీసుకోవాలనుకునే విద్యార్థులకు బ్రిలియంట్ ఎంసెట్ కోచింగ్ వారు ఎంసెట్ క్రాష్ కోర్స్ నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలియజేసారు, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మీరంతా డాక్టర్లు ఇంజనీర్లు అయి తమ దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు ఈ ఎంసెట్ మోడల్ పరీక్ష ఫలితాలను ఈనెల 28వ తేదీన తెలియజేస్తామని బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.ఎన్ ఆర్, అధ్యాపకులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి గోటి తలంబ్రాలు



**జూలూరుపాడు మార్చి,24:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జూలూరుపాడు గ్రామానికి చెందిన మహిళలు భద్రాద్రి రామయ్య ఆలయం నుండి సేకరించిన వడ్లతో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామం జపిస్తూ నెల రోజులుగా వడ్లను చేతి గోళ్ళతో వలుస్తూ గోటి తలంబ్రాలను సిద్ధం చేశారు. గోటితో వలచిన తలంబ్రాలను జూలూరుపాడు రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఐదు గంటలకు జూలూరుపాడు రామాలయం నుండి గోటి తలంబ్రాలను తీసుకుని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాద్రి రామయ్య సన్నిధికి గ్రామంలో ఉన్న మహిళలు పిల్లలు పెద్దలు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ గోటి తలంబ్రాలు రామయ్యకు సమర్పించేందుకు కాలినడకన భద్రాద్రి రామయ్య సన్నిధికి బయలుదేరారు.

# కామ దహనం లో పాల్గొన్న చిన్నారులు



**కోరుట్ల మార్చి 24 :** హెూలీ కి ముందు రోజు కామ దహనం ను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీ లో రాత్రి కామ దాహానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చురుకుగా పాల్గొని డప్పు చెప్పులతో కామ దహనం ను నిర్వహించి ముందస్తు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలి

: మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి తాండ్ర ప్రభాకర్ రావు



**ములకలపల్లి మార్చి 24 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మాధారం గ్రామంలో గత మూడు రోజులు గా జరుగుతున్న పెద్దమ్మతల్లి కొలుపులో అమ్మవారిని దర్శించుకున్న ములకలపల్లి మాజీ జడ్పీటిసి బత్తుల అంజి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సుల తో మాధారం గ్రామ ప్రజలు మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండలాని అన్నారు పెద్దమ్మతల్లి గుడి కమిటీ సభ్యులు ఊకంటి రవి లక్ష్మీనారాయణ ముదిగొండ వెంకటేశ్వరరావు గనప సత్తయ్య మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతి రెడ్డి శనగపాటి రవి సురభి రాజేష్ అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ ముదిగొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా టి.కృష్ణ ని అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డి



**శేరిలింగంపల్లి మార్చి 23,** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా టి.కృష్ణ ని అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డి ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి నియమించారు. ఆదివారం చల్లా నర్సింహారెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి,టిపిసిసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి,డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా మరియు అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గౌరవ చల్లా నర్సింహ్మారెడ్డి కి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ కి మరియు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజా సౌకర్యార్థం త్వరలో రోడ్డును వేయిస్తాం: కె.యం.ప్రతాప్



కుత్బుల్లాపూర్131 డివిజన్ పరిధిలోని ముద్దాపురం కాలనీలో,కాలనీ నుండి కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్ వరకు రోడ్డును వేయించమని, రోడ్డు సమస్యను పరిష్కరించమని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, పెద్దలు కె.యం.ప్రతాప్ ని శ్రీ ముద్దాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజా సౌకర్యార్థం త్వరలో రోడ్డును వేయిస్తానన్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను, పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సలహాదారులు కృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు వెంకటేష్, అధ్యక్షులు జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ధనంజెయుడు, ఉప ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీహరి, సుధాకర్, కోశాధికారి హేమంత్, కార్యవర్గ సభ్యులు: రాజేష్, శివ, సాయికుమార్, జగన్మోహన్ రెడ్డి,శ్రీనివాస్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి : పార్టీ శ్రేణులకు మాధవరం కాంతారావు పిలుపు



**కూకట్ పల్లి మార్చి 24,** కేంద్రంలో మరోసారి మోది ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టింది, ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున బిజెపిలోకి వలసలు ఊపందుకున్నాయి, ఈ సందర్భంగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో అసెంబ్లీ కార్యాలయంలో ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భగవంత్ రెడ్డి పెద్ద ఎత్తున వారి అనుచరులతో మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన బిజెపి పోలింగ్ బూత్ సమావేశంలో కాంతారావు మాట్లాడుతూ భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. ఈసారి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పోలింగ్ బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, ఇంటింటికీ గడప గడపకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి దేశానికి మరోసారి మోది నాయకత్వం దిశగా వివరించాలని బూత్ అధ్యక్షులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు ప్రదీప్ రావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బిజెపి నాయకులు సురేందర్, సోమశేఖర్, వినోద్, రాము, అనీల్, సంతోష్, వచన్, అర్జున్, సూరిబాబు, సత్యనారాయణ, జగదీష్, చందు, ప్రవీణ్, జ్యోతి, లహరి పాల్గొన్నారు.

## చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని కలసిన నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన



**శేర్లింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నివాసంలో ఆదివారం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ భాస్కర్, పల్నాటి అశోక్, వినోద్, సంధ్య, షాలిని, నాగమణి, లక్ష్మమ్మ, కళ్యాణి తదితరులు రంజిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## కొండ సురేఖ మురళి నీ కలిసిన బీసీ నేతలు తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి 24,** కార్పొరేషన్లు ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం, ఇందిరమ్మ స్ఫూర్తి పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం, మంత్రిమండలి లో 16 కార్పొరేషన్లు ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, శాసనసభ మంత్రి మండలి లో ఉన్న మంత్రులందరికి అందరికీ, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తు జూబ్లీహిల్స్ లోని ఎంపీ, ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉన్న ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్, ఎండోమెంట్ శాఖల మంత్రి కొండ సురేఖ మురళి నివాసంలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, వారితోపాటు సందీప్ వివేక్, బాణాల వెంకటేష్, అవినాష్, సంతోష్, చారి, నర్సి, విజయమ్మ, జయమ్మ, లక్ష్మి, రమ, పవన్, శ్రీకాంత్, బాబు టింకు తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం





**కుత్బుల్లాపూర్ మార్చి 24,**

బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ది.26-3-2024న కుత్బుల్లాపూర్ నియోజవర్గం లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, పట్నం సునీత మహేందర్ రెడ్డి విచ్చేయుచున్నందున ఆ సమావేశం విజయవంతం చేయడం కోసం ఆదివారం కుత్బుల్లాపూర్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ 26న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేహానికి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు హాజరయ్యేలా నాయకులు సమన్వయము చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు నాయకుడికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం గౌరవం ఉంటాయి



**కూకట్ పల్లి మార్చి 24,** కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకుడికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం గౌరవం ఉంటాయని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ , బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకుని ఇతర పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలను సైతం కలుపుకొని పార్టీ పటిష్టానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ కు చెందిన మహిళా నాయకురాలు నాగమణి ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ కి చెందిన గంగా శివకుమారి ప్రధాన కార్యదర్శి, పుష్పారాణి, సంధ్య మరియు వారి అనుచరులు 30 మంది మహిళలు , కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో బిజెపి టిఆర్ఎస్ కు చెందిన సుమారు వందమంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వీరందరికీ బండిరమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఏ పార్టీకి లేనివిధంగా 136 సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ అని ఇలాంటి పార్టీలో పని చేయడం ప్రతి కార్యకర్త అదృష్టంగా భావించాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల కలయిక అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు అభినందనీయులన్నారు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామన్నారు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మన ప్రియతమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ ఆరు గ్యారెంటీల్లోనూ మహిళలకు పెద్దపీట వేసేలా పథకాల రూపకల్పన జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వీటి ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు సీటును మొదటిసారిగా ఓ మహిళకు కేటాయించడం అభినందనీయ మని బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు ,ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, పుష్ప రెడ్డి, కరికే పెంటయ్య, రాజేందర్, శివ చౌదరి, అరుణ్, మధురి రాము , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**కూకట్ పల్లి మార్చి 24,**

ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ ప్రధాన రహదారిలోని ఫేస్ వన్ బస్ స్టాప్ లో కమిటీ సభ్యులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో బాటసారులకు మంచి నీటిని అందిస్తూ దాహార్తిని తీర్చాలని లక్ష్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు . కార్యక్రమంలో అవోప మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కట్టా రవికుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సభ్యుల గురు ప్రసాద్, సతీష్ ,సాయి రాఘవేంద్ర, అనిల్ కుమార్, జై కుమార్ గుప్త, దారం వెంకటేశం, నాగేష్ ,సురేష్ కుమార్, హరి ప్రసాద్ ,ఎర్రం ప్రవీణ్ ,అడ్వకేట్ సురేష్, నవీన్, లక్ష్మీకాంత్ , కృష్ణ కిషోర్ , వేణుగోపాల్, వెంకటేశ్వర్లు ,శ్రీనివాస్ ,నీల సంతోష్ ,పవన్ తదితరులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించడంతో పాటుగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచ నీటి దినోత్సవం లో జల సంరక్షణ కోసం నినదించిన మహిళలు

**ఎల్బీనగర్, మార్చి 24,** హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్(హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి) జలమండలి ఆదేశాలతో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలను పుర్కరించుకుని డివిజన్ 10 ఏ ఎల్బీనగర్ పరిధిలోని హస్తినాపురం అగ్రికల్చర్ కాలనీలో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ విచ్చేసి మహిళలకు కరపత్రంలను పంచి నీటి యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ తమిళనాడు కర్ణాటక గతంలో కేఫ్ టౌన్, లాథూర్ లాంటి నగరాలలో ఏర్పడిన నీటి కొరత గురించి వివరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో జలమండలి అధికారులు సిబ్బంది 24/7 సేవలు అందిస్తున్న ఫలితంగా నగరవాసులకు సమృద్ధిగా నీరు లభిస్తున్నప్పటికీ ముందు జాగ్రత్తగా నీటిని పొదుపుగా వాడటం అలవర్చు కావాలి ముఖ్యంగా




వృధా కాకుండా వినియోగించుకోవాలని వివరించడం జరిగింది అదేవిధంగా వర్షపు నీటిని ఓడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని పాత వాటిని పునరుద్ధరించుకోవాలని అందుకు కావాల్సిన సలహాలు సూచనల కోసం జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ గారినీ లేదా తమ సంస్థ ప్రతినిధులను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. మహిళలు సేవ్ వాటర్ సేవ్ లైఫ్, నిర్మిద్దాం నిర్మిద్దాం ఇంకుడు గుంతలు నిర్మిద్దాం జల సంరక్షణ మనందరి బాధ్యత అంటూ కరపత్రాలు ప్రదర్శిస్తూ నినదించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలకు సంబంధించిన మహిళలు యోగ మాతాజీ విజయ యోగ గురువు విజయ ప్రతాప్ మహారాజ్ సంస్థ కోఆర్డినేటర్స్ అండ్ సూర్య, టిఆర్సి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ పాలనకాకర్షితులై భాజపాలో చేరికలు

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

**బాలనగర్ మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్ తదితరుల చేరిక**



**బాలానగర్ మార్చి 24 :** దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమోఘమైన అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధిని చూసి నేడు బిజెపి పార్టీలోకి అనేకమంది ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారని పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు డీకే అరుణ సమక్షంలో బాలానగర్ బీజేపీలోకి భారీగా చేరికలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికల వేళ మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో రాజకీయం రంజుగా సాగుతోంది. బీజేపీ అభ్యర్థి డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో %శ్రీ% పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. జడ్చర్ల నియోజక వర్గం బాలానగర్ లో టిఆర్ఎస్ పార్టీ కి చెందిన సుమారు 30 మంది నాయకులు, కార్యకర్తలు అరుణమ్మ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. విరందరికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా స్వాగత్తించారు.

బిజేపిలో చేరిన వారిలో.. యాదవ సంఘం మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, బిసి నేత ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, మాజీ గ్రంథాలయ కమిటీ ఛైర్మెన్, మాజీ వార్డ్ సభ్యులు గాండ్ల ప్రభాకర్, సూరారం మాజీ సర్పంచ్ పూడూరు లింగం, రంగాపురం రఘునాథ్ రెడ్డి, ఉల్కoదకర్ మహేశ్వర్ జీ, నల్లవోతుల శ్రీకాంత్, సాటి నరేష్, భాగం రవి, భాగం శివ, బత్తుల శ్రీకాంత్ గౌడ్, భాగం శ్రీకాంత్, బంగూరి శ్రీశైలం, క. లక్ష్మి, సూరారం గ్రామస్తుడు సతీష్, పెద్దబాయి తాండకు చెందిన రవీందేర్ నాయక్ తో పాటు మరో 20 మంది ఉన్నారు.

## పాలమూరు ఎంపీగా అరుణమ్మను గెలిపించుకుంటాం

**బిజెపి నాయకులు ఎడ్ల బాలవర్ధన్ గౌడ్**



**జడ్చర్ల మార్చి 24 :**జడ్చర్ల నియోజకవర్గంలో బీసీ నేతగా పేరు పొందిన జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామ నివాసి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ఆదివారం బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపి అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో ఆయన బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాల వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పాలమూరు ఎంపీగా డీకే అరుణమ్మను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం భారతీయ జనతా పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని ఆయన ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ పేర్కొన్నారు. తనతోపాటు జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, రఘునందన్ రెడ్డి, నవీన్ తదితరులు బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాపోతుల శ్రీనివాసులు, సాహితీ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మాదాపూర్ డీసీపీ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



**శేరిలింగంపల్లి :**
రానున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫిజ్ పెట్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ లో ఆదివారం మాదాపూర్ జోన్ డీసీపీ మరియు ఆడిషనల్ డీసీపీ మియాపూర్ ఏసీపీ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచానియా సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు సజావుగా సాగాలని ఆదివారం మాదాపూర్ డీసీపీ ఆధ్వర్యం లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో లో మాదాపూర్ జోన్ డీసీపీ తో పాటు ఆడిషనల్ డీసీపీ మియాపూర్ ఏసీపీ మరియు మియాపూర్ ఆర్ సీ పురం కొల్లూర్ చందానగర్ ఎస్ హెచ్ఓలు ఎస్ఎల్ఎస్ మియాపూర్ డివిజన్ సీ ఐ ఎస్ ఎఫ్ తో పాటు మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై ఆకస్మిక తనిఖీలు... కేసులు... మద్యం సీజ్...

**భువనగిరి :** మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులపై రూరల్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేసి ఆదివారం కేసులు నమోదు చేశారు. బెల్ట్ షాపులపై తనిఖీలు, కేసులకు సంబంధించి ఎస్సై వి. సంతోష్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం...
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలోని వడాయి గూడెం, అనంతారం, బి.ఎన్ తిమ్మాపూర్ లలో నిర్వహిస్తున్న బెట్టు షాపులపై ఆకస్మికంగా తనిఖీలు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 132బీరు బాటిల్స్, 20 క్వాటర్ బాటిల్స్ , టోటల్ గా 131లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. పలు బెల్ట్ షాపుల యజమానుల ముగ్గురుపై కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు. ఎవరైనా కోడ్ ఉల్లంఘన చేసి బెల్ట్ షాపులు నిర్వహిస్తే 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వివరించాలి

### ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి - చీర్కా సురేష్ రెడ్డి



**భువనగిరి :** మండలంలోని హన్మపురం, అనంతారం, బి ఎన్ తిమ్మా పురం, ముత్తిరెడ్డిగూడెం, తుక్కపురం పలు గ్రామాల్లోని శక్తి కేంద్రం సమావేశాలు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశాలకు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి మరియు అసెంబ్లీ కన్వీనర్ చీకా కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి . బిజెపికి మెజారిటీ ఓట్ లు వచ్చేల ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. మోదీ కేంద్ర ప్రభుత్వం పథకాలను ఇంటింటికి వివరించాలని కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కంఠం కిషోర్, మండల కార్యదర్శి తోటకూర వెంకటేష్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాణిక్యం రెడ్డి, భూత్ అధ్యక్షులు రవి, బబ్బూరి సురేష్ గౌడ్, జ్ఞానేశ్వర్, రత్నపురం శ్రీకాంత్, శక్తి కేంద్రం ఇంచార్జ్ బి. అరవింద్, బీజేవైఎం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఊరు ప్రతి వాడ వాడ కామ దహన వేడుకలు





**భీంగల్** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ (వి.హెచ్.పి) భీంగల్ శాఖ ఆధ్వర్యంలో అంగడి బజార్ కామ దహనం కార్యక్రమం నిర్వహించడం ప్రతి సంవత్సరం అనవాయతిగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మెంబర్స్ రజనీకాంత్, సాదు, ప్రమోద్,
టేలర్ శ్రీను, నాగరాజు పంతులు, దేవేందర్, భీంగల్ శాఖ పాల్గొన్నారు.

# కరీంనగర్ జైలుకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

### తస్లీమాకు 13రోజుల రిమాండ్

### శుక్రవారం ఏసీబీ కి చిక్కిన మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

**మహబూబాబాద్ :** ఏసీబీ అధికారులకు చిక్కిన మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు వచ్చే నెల 4 వరకు రిమాండ్ విధిస్తున్నట్లు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి జి.ప్రేమలత తెలిపారు. ఈనెల 16న వరంగల్ జిల్లాలో ఏసీబీ న్యాయస్థానాన్ని ప్రారంభించారు. మొదటి కేసు తస్లీమా కావడం విశేషం. ఏసీబీ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసిన మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, ప్రైవేట్ ఉద్యోగి వెంకట్ ను శనివారం ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఏసీబీ కోర్టు 13రోజుల రిమాండ్ విధించగా పోలీసులు వారిద్దరిని కరీంనగర్ జైలుకు తరలించారు.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**కాంగ్రెస్ కార్యకర్తలే మా బలం,మీ వెంటా ఉంటా,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా,మీతో నడుస్తా..**
**జీవితాంతం ప్రజా సేవకె అంకితం,పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి..**
**శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తీసుకుంటాం..**
**శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ అభ్యర్థి..**
**శ్రీ.చల్లా నర్సింహ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్..**
**రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..**



**శేరిలింగంపల్లి** నియోజకవర్గ పరిధిలోనీ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.చల్లా నర్సింహ రెడ్డి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ లో చేరిన 300 మంది బీఆర్ఎస్,బీజేపీ కార్యకర్తలు,కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు హనీఫ్,హమీద్ మరియు కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీ గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్,ఎండి యాకూబ్,నాగేష్,ఎం.శ్రీనివాస్ ,కే.ప్రశాంత్,సిహెచ్ రణధీర్,గౌతమ్,అరుణ్ కుమార్,వంశీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మహిళలు శ్రావణి,పార్వతి,కవిత. చైర్మన్ శ్రీ.చల్లా నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ పదేళ్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేస్తుందని,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటానని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటాం అని,ప్రతి కార్యకర్త అండగా ఉంటాం అని,అభివృదే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతం అని అన్నారు. శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గారు,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ అభ్యర్థి గారు మాట్లాడుతూ ఇక్కడ బీఆర్ఎస్,బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని



అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు. మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటా,జీవితాంతం ప్రజా సేవకె అంకితం చేసాం,పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు.
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు..సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా అందిద్దాం అని అన్నారు..
కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు మరియు నాయకులు ఈరోజు డీసీసీ అధ్యక్షులు శ్రీ.చల్లా నర్సింహారెడ్డి గారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెసులో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బోనాలు.. ఆధ్యాత్మిక సంబరాలు..

**సంస్కృతి సంప్రదాయాలకు మన పల్లెలు పట్టుగొమ్మలు...**
**అమ్మ దయతో ప్రజలంతా బాగుండాలి: నీలం మధు ముదిరాజ్...**






**పటాన్ చేరు** బోనాలు ఆధ్యాత్మిక సంబరాలని, పేద, ధనిక తేడా లేకుండా ఐక్యమత్యంతో పల్లెల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకారమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు.జిన్నారం మండలం గడ్డ పోతారం గ్రామంలో కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.
అనంతరం నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో సంస్కృతి, సంప్రదాయలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలు, జాతరాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయి,మాజీ సర్పంచ్ అశోక్,మాజీ చైర్మన్ మాణిక్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కుమార్, వార్డు సభ్యులు కార్తీక్,నర్సింగ్ రావు,వీరేశం గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ సుభాష్, దేవాలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్,చక్రపాణి, శ్రీనివాస్ నర్సింగరావు, మాణిక్యం,దేవయ్య,పి చంద్రయ్య,కే కృష్ణమోహన్,అర్జున్, సత్యనారాయణ,ఏ శ్రీనివాస్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమాతను కాలుష్యం నుండి కాపాడుకుందాం!!

### హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్



**శివ్వంపేట** ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ
మనం ఉపయోగించే రసాయన ఎరువుల వల్ల భూమి తన సారవంతాన్ని కోల్పోతుంది అని భూమిలో ఉన్న సారవంతమైన పొరలు కరిగిపోయి ఇసుకగా మారుతుంది. రాను రాను భూమిలో ఎలాంటి పంటలు పండే అవకాశం ఉండదు. ఈ విషయాన్ని ఈషా ఫౌండేషన్ సద్గురువు జగ్గు వాసుదేవ్ గారు వివరిస్తూ 25 సంవత్సరాల్లో ప్రపంచంలోని 75% భూమి ఇసుకగా మారుతుంది. ఈ రసాయన ఎరువులు వాడి నందు వల్ల మిగిలిన 25% భూమి లో వచ్చే పంటలు కూడా ఇదమితంగా ఉంటాయి. కరువు కాటకాలు ఏర్పడతాయి పంటలు లేక తినడానికి ఆహారం లేక ప్రజలు తల్లడిల్లిపోతారు ఒకరినొకరు భూవివాదాలతో తలపడే రోజులు సమీపిస్తున్నాయి. ఇప్పటికైనా మేధావులు శాస్త్రవేత్తలు ప్రజాప్రతినిధులు గ్రామాల్లోకి వెళ్లి రైతులకు జరగబోయే అనర్థాన్ని వివరించాలి వాళ్ల సంతతి భవిష్యత్తుకు మనం భగవంతుడు ఇచ్చిన ఈ భూమాతను కాలుష్యం నుండి రక్షించుకోవడం ఎంతైనా అవసరం ఉందని , రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను వినియోగంలోకి తీసుకురావాలి సేంద్రియ ఎరువులను రైతులే స్వయంగా తయారు చేసుకునే విధానాన్ని రైతులకు ప్రభుత్వం సూచించాలి. భూసారంతో పాటు వాతావరణం లో మన వల్ల కలుషిత మవుతున్న కాలుష్యాన్ని అరికట్టాలి ఒకవైపు నీటిని కాలుష్యం చేస్తున్నాం, మరోవైపు గాలిని కలుషితం చేస్తున్నాం, ఆకాశాన్ని కాలుష్యంతో నింపుతున్నాం మిగిలింది ఒక అగ్ని మాత్రమే ఇలా పంచభూతాలన్నిటిని కలుషితం చేస్తున్నాం చివరకు మిగిలేది అగ్ని మాత్రమే ఈ సృష్టినంత ముంచి వేస్తుంది అని సామాన్య రైతులకు. ఈరోజు ప్రపంచ వాతావరణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో సోదరులందరికీ ఈ సందేశాన్నిస్తున్నాను తూచా తప్పకుండా ఆచరించండి అని పంచభూతాలను రక్షించుకుందాం భావితరాలను కాపాడుకుందాం అని హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్ అన్నారు.

# ఇటిక్యాల గ్రామంలో టిడిపి ఇంటింట ప్రచారం

**కొలిమిగుండ్ల, మార్చి 24:** కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో టిడిపి నాయకుడు తోట శివారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం టిడిపి నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. బాబు సూర్యుటి భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా తోట శివారెడ్డి , కార్యకర్తలతో కలిసి టిడిపి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఆయన ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తోట శివారెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తోట పరమేశ్వరరెడ్డి,అజుగ్గుట్టు నరేంద్ర రెడ్డి, కాటసాని సాయి రెడ్డి, నాగార్జున, హరినాథ్ రెడ్డి,చిన్న బాలు, నారాయణ యువకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మోరిపిరాలలో బిజెపి లోకి భారి చేరికలు



**ఆత్మకూరు, మార్చి24 యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** ఆత్మకూరు మండలం మోరిపిరాల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మోడీ పాలన ఆశయాలు నచ్చి మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కిసానమోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ,యువ మోర్చ మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్,లోడి మహేష్
పార్టీ లో చేరిన నాయకులు బండ రాములు,ముప్పిడి మహేష్,పుట్టల వెంకటయ్య, ముప్పిడి ప్రవీణ్,గంగారాం సాయికుమార్,ముప్పిడి అనిల్,ముప్పిడి అఖిల్, పడకంటి కుమార్,వడపర్తి ఉప్పలా చారి,ముప్పిడి తనీష్,ముప్పిడి సాయి కిరణ్,మల్లెపూల సైదులు, యాస మహేష్, కొమ్మిడి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యామ మల్లేష్ భారీ మెజార్టీతో గెలిపించాలి

## మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



**ఆత్మకూర్, మార్చి24 యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** ఆత్మకూర్ మండల కేంద్రం లో లోక్సబ ఎన్నికల బీఆర్స్ పార్టీ అభ్యర్థి గా ఉద్యమ నాయకుడు, బీసీ బిడ్డ, క్యామా మల్లేష్ కి అవకాశం ఇచ్చిన, కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన ఆత్మకూరు బీఆర్ఎస్ మండల నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది రెండు లక్షల రుణమాఫీ ,గృహలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు , రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు అందని రైతుబంధు ,రాష్ట్రంలో కరెంటు కోతలు పంటలు ఎండిపోయి రైతులు బాధపడుతుంటే పట్టించుకోని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అదేవిధంగా ఉద్యమ నాయకుడు అయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాము.
ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకన్న గౌడ్ మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి మాజీ రైతుబంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి మాజీ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి బూడిది శేఖర్ గౌడ్ ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న మండల సీనియర్ నాయకులు సోలిపురం ఉపేందర్ రెడ్డి సోలిపురం రామ్ రెడ్డి కోరే బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండు పడగల వెంకటేశ్వర స్వామి ఆలయ డెవలప్మెంట్ కమిటీ ఎన్నిక



**రాజపేట మార్చి: 24**
రాజపేట మండలం లోని పాముకుంట గ్రామంలో వెలిసిన శ్రీ 12 పడగల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆలయ పూజారి తిరుణహరి నరేష్ ఆధ్వర్యంలో పూర్ణ ప్రాణ ప్రతిష్టాపన కోసం ఏకగ్రీవంగా శివకుమార్ గౌడ్ ని అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ పూజారి, రాపోలు అమరేందర్ రెడ్డి, విశ్వాస్ రెడ్డి, పిచ్చిరెడ్డి ,పుండరీకాన్ రెడ్డి , చెక్కిళ శంకర్ , గంగిశెట్టి రాజు, జెన్నేపల్లి రవీందర్ , జన్నెపల్లి బాలరాజు,రాములు నాయక్, రాంజీ నాయక్ , ఎడ్ల బాలలక్ష్మి, రమేష్ నాయక్, రంగ నరేష్, చిక్క ను స్వామి, రంగానరేష్ , ఎడ్ల నరేష్ , ఎడ్ల బంగారెడ్డి, గుంటి అనిల్, నీలం సాగర్ బాలకిషన్,భూక్య శీను,కమిటీ సభ్యులు, మహిళాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తాపురం స్టేజి వద్ద స్కూటీని ఢీ కొట్టి కారు పల్టీ





**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చ్ 24 వలిగొండ :**
వలిగొండ మోత్కూరు ప్రధాన రహదారి మీద ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు హైదరాబాద్ కు చెందిన వారు కారులో మోత్కూరుకు పెళ్లికి వెళుతుండగా చిత్తాపురం స్టేజి వద్ద. స్కూటీని తప్పించబోయి కారుపల్టి కొట్టగా. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులు గాయాలు అయ్యాయని అక్కడే ఉన్న స్థానికులు తెలిపారు వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా భువనగిరిప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం



**రాజాపేట,మార్చి 24**
రాజపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన కేశపురం లత అనారోగ్యంతో మృతి చెందిందగా ఆదివారం ఈ విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ద్వారా పేదింటికి సాయం అందించిన ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మన్నే మల్లయ్య, మిషన్ భగీరథ మన్నె కిష్టయ్య రాష్ట్ర మాల మహానాడు పాల్గొన్నారు.

# అధికార ప్రతినిధిగా రేగొండ భాస్కర్ నియామకం



**రాజాపేట మార్చి 24** రాజపేట మండలం భారతీయ జనతా యువమోర్చా మండల అధికార ప్రతినిధిగా రేగొండ భాస్కర్ నియమితులయ్యారు. ఆదివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజపేట మండల బీజేవైఎం కార్యవర్గం ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షుడిగా మార్క శివకుమార్ ని నియమిస్తూ మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు నియామక పత్రాన్ని అందజేశారు. మరియు ప్రధాన కార్యాదర్శులుగా కోయ మధు, వట్టెం శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా కోల శ్రీను, ఐరని శ్రీధర్, ఉప్పరి కిరణ్ కుమార్ అధికార ప్రతినిధిగా రేగొండ భాస్కర్ లని నియమించారు. ఈ కార్యక్రమంలోబీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, సీనియర్ నాయకులు మేకల రమేష్ , కుమ్మరి లక్ష్మణ్, ఎర్రగోకుల వినోద్, సాధనబోయిన శంకర్, రంగ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ భావంతో, సహజరంగులతో హెూలీ పండగ జరుపుకోవాలి

## పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్



**రాజాపేట ,మార్చి 24**
స్నేహ భావంతో ఉత్సాహంగా ఉల్లాసంగా సహజరంగులతో హెూలీ పండుగ జరుపుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన హెూలీ(రంగుల పండుగ) పర్వదినం గురించి మాట్లాడారు. హెూలీ పర్వదినం అనేది చాలా ప్రాశస్త్యం కలిగినటువంటి పండుగని ఈ సందర్భంగా సహజ రంగులను వాడడం ద్వారా ఈ కాలంలో వచ్చేటువంటి అనేక రకాల చర్మ వ్యాధులను నివారించుకోవచ్చని అదేవిధంగా అందరూ కలిసిమెలిసి సోదర, సమానత్వ భావంతో మెలగడానికి ఈ పండుగ దోహదపడుతుందని తెలియజేశారు. రసాయన రంగుల వాడకం వలన చర్మవ్యాధులు పెరగడంతో పాటు కళ్ళు కూడా పోయే ప్రమాదం ఉంటుందని అందువలన చాలామంది కృత్రిమ రసాయన రంగుల వాడకాన్ని తగ్గిస్తూ సహజరంగులనే వాడాలని, కోడిగుడ్ల ను అనవసరంగా వృధా చేయవద్దని కోరారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# తాగి వాహనం నడపొద్దు

## : ట్రాఫిక్ ఎస్ఐ టి బాలచంద్రుడు



**గద్వాల, మార్చి 24**
గద్వాల పట్టణ తాగి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గద్వాల్ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ టి.బాలచంద్రుడు హెచ్చరించారు. గద్వాల పట్టణంలోని డ్యామ్ రహదారిపై ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు.మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని గుర్తించేందుకు బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీలు చేశారు. ముగ్గురు మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు మరియు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానాలతో పాటు చర్యలు తప్పవన్నారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రఫిక్ సిబంది పాల్గొన్నారు.

# హెూలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి : ఎస్సై చంద్రకాంత్



**జోగులాంబ గద్వాల మార్చి 24**
మానవపాడు:జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని ప్రజలు యువకులు హెూలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపు కోవాలని కోరుట రేపు జరుపుకునే హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువకులు హెూలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై రష్ డ్రైవింగ్ చేయరాదని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదుఅని అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

## : ట్రఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**గద్వాల, మార్చి 24:**గద్వాల పట్టణం పట్టణంలో సోమవారం ప్రజలు హెూలీ పండుగను ప్రశాంతంగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సూచించారు. హెూలీ పండుగను పురస్కరించుకుని ఆదివారం తన ట్రాఫిక్ కార్యాలయం నుండి ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. పట్టణ ప్రజలకు ముందుగా ట్రాఫిక్ పోలీసు వ్యవస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేసారూ.పట్టణ ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు.ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని అన్నారు. ముఖ్యంగా యువత, తల్లిదండ్రులు, పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతి ని తెలియజేయాలని కోరారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు.

# 1సీనియర్ జర్నలిస్ట్ రఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు పాల్గొన్న జర్నలిస్ట్ నాయకులు



**భువనగిరి, మార్చి 24**
భువనగిరి పట్టణ సీనియర్ జర్నలిస్టు కిరణాలు స్టాఫ్ రిపోర్టర్ మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ రఫీ ఆధ్వ ర్యంలో వారి నివాసం లో ఇఫ్తార్ విం దును ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందులో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్ బాబా మరియు మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ ఇంతియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడ పవిత్ర రంజాన్,మాసం ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అలాగే ప్రత్యేక ప్రార్ధనల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ప్రజలపై అల్లాహ్ దీవెనలు ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్.కాజా ఫసిద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, రిపోర్టర్ ఇసాక్,డిసిసి జిల్లా కార్యదర్శి మహమ్మద్ మజహర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ షఫీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య చొరవతో పనులు వేగవంతం

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్





**రాజాపేట, మార్చి 24 :**
రాజపేట మండలం కాల్వపల్లి పొట్టిమర్రి వాగుపై 4 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయం తో హై లెవెల్ బ్రిడ్జి ను పనులను ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో వేగంగా సాగడం పట్ల రాజాపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు . ఆదివారం జరిగే పనులను పరిశీలించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ , ఓబీసీ మండల అధ్యక్షుడు బోంతు సుధాకర్ , మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ , కళ్లెం పాండు కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, గౌర బక్కయ్య , ఇంజ శ్రీ రాములు, చేర్యాల నాగయ్య, కళ్లెం గణేష్ ,కళ్ళేం యాదగిరి, బింగి రమేష్, చేర్యాల లక్ష్మయ్య ,ఇంజ దాస్, పెంట దామోదర్ ,పెంట సిద్ధులు, ఇంజ ఎల్లయ్య,ఇంజ మహేష్, బళ్ల శ్రీకాంత్, కలకుంట్ల సంపత్, ఎంపిటిసి బోద్దుల మౌనిక నాగేష్, బాలరాజు గౌడ్, గుంటీ శ్రీనివాస్, మరియు కాల్వపల్లి గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించిన వారిలో వున్నారు.

# వసంతాల కేళి.. "రంగుల రంగోళి"

**- డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్**





**హైదరాబాద్, మార్చి 24,**
:భారత దేశంలో అతి ముఖ్యమైన పండుగ హోలీ. ఈ వేడుకను ఒక్కో ప్రదేశంలో ఒక్కోలా ఆనందోత్సహాలతో జరుపుకుంటారు. నాతోటి జర్నలిస్టు మిత్రులకు, నా స్నేహితులకు, రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ మాట్లాడుతూ కుల మత ప్రాంతాలకు అతీతంగా దేశమంతట రంగుల పండగ హోలీని చిన్న పెద్ద పిల్ల పాపలు అంతా ఆనందంగా జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగకు ఓ ప్రత్యేకత ఉంటుంది. ప్రతి పర్వదినానికి ప్రత్యేక నేపథ్యంతో పాటు వివిధ ప్రయోజనాలు ముడిపడి ఉంటాయి. అలాగే రంగుల పండుగ హోలీ కేవలం సంతోషకరమైన వేడుకలకు మాత్రమే పరిమితం కాదు. ఈ సంవత్సరం హోలీనీ 2024 మార్చి 25న జరుపుకొనున్నారు. హోలీ పండుగ అనేది ఆశీర్వాదాలు, కోరికలను నెరవేర్చుకోవడానికి సరైన సమయం. చిన్న పెద్ద అందరూ కలిసి హోలీ పండుగను సంతోషంగా ఆనందంగా జరుపుకుంటారు. ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో చేసుకుంటారు. వసంతాలతో రంగుల రంగేళి హోలీని దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క లాగా జరుపుకుంటారు. అయితే మన దేశంలోని బర్సాన ప్రదేశం చాలా ప్రసిద్ధి ఇక్కడ హోలీ రోజున రాధా రాణి ఆలయంలో లాత్ మార్ అనే క్రీడను ఆడతారు. లాక్ మార్ హోలీలో కొన్ని వేల మంది సాక్షిగా స్త్రీలు పురుషులను కర్రలతో పడతారు అయితే పురుషులు మాత్రం ఆ లాటి దెబ్బలు తమపై పడకుండా దాలు లేదా కీళ్లతో తమను రక్షించుకుంటారు. మహిళలంతా హోలీ పాటలను పెద్దగా శ్రీ రాదే లేదా శ్రీకృష్ణ అంటూ పాడతారు. పరిశుద్ధమైన బ్రజ్ మండలం హోలీ పాటలను పాడుతారు. గ్రామం నుంచి వచ్చే పురుషుల కోసం మహిళలంతా కర్రలతో ఎదురుచూస్తూ ఉంటారు.ఆ పురుషులు ఊరిలోకి అడుగుపెట్టగానే లాఠీలతో తరుముతూ రంగులు పులుముతూ పరుగులు పెడుతూ సందడి చేస్తారు.ఈ సాంప్రదాయం శ్రీకృష్ణుడు గోపికల మధ్య జరిగిన కథకు అనుసంధానంగా చెప్పుకుంటారు.బర్సా నాలో చిన్న యుద్ధ పోటీలు పాటలు నృత్యాలు కార్యక్రమాలు నిర్వహించుకుంటారు.ఇక మరో ప్రదేశం అయిన మధుర సమీపంలో దౌజీ అనే గ్రామంలో హోలీ మరుసటి రోజు వేడుకలు నిర్వహించుకుంటారు.ఈ వేడుకల్లో పురుషులు స్త్రీలు రంగులు జల్లుకోవడంతోపాటు ఎంతో కోలాహలంగా ఈ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు రాత్రి హోలిక దహన్ నిర్వహిస్తారు. కాగా ఈ ఏడాది హోలీ పండుగ సందర్భంగా చంద్రగ్రహణం ఏర్పడనుంది.

# కబ్రస్థాన్ స్థలంలో.. "చెత్త చెదారం"

**– ఆగ్రహం వ్యక్తం చేసిన మైనారిటీలు**



**రుద్రంగి మార్చ్ 24,** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని కబ్రస్థాన్ స్థలంలో చెత్త చెదారం వేసి డంపింగ్ యార్డ్ గా మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన ముస్లిం మైనారిటీ సభ్యులు. ఈ సందర్భంగా మైనారిటీ మండల అధ్యక్షుడు మహ్మద్ షాదుల్లా మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్ర స్థలంగా భావించే కబ్రస్థాన్ స్థలంలో చెత్త చెదారం వేసి డంపింగ్ యార్డ్ గా మార్చడం చాలా బాధాకరమని అన్నారు.
అలాగే గత ప్రభుత్వం సర్వే నంబర్ 428 లో మూడు ఎకరాల భూమి కబ్రస్థాన్ కోసం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇప్పుడు స్థలం కబ్జాకు గురవుతుందని అన్నారు.కబ్రస్థాన్ స్థలంలో మట్టి తవ్వకాలు కూడా జరుపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్రస్థాన్ స్థలాన్ని పరిశీలించి కబ్జా కాకుండా చూసి చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆలాగే ఈ రోజు మైనారిటీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షుడిగా మహ్మద్ షాదుల్లా, ఉపాధ్యక్షుడిగా చంద్ పాషాని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**మేడిపల్లి మార్చ్ 24 (**
: భీమారం మండలం గోవిందరం గ్రామం లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భ ంగాస్వామివారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.. అనంతరం వేద పండితులు ప్రభుత్వ విప్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమవరం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల శేఖర్, నర్సయ్య, ప్యాట నారాయణ, పుల్లూరు దేవయ్య, లింగయ్య, పరంధాం, వెంకటేష్, గ్రామ వి డి సి సభ్యులు నరేష్, రాజేష్ ,సురేష్, అశోక్ రావు, రాజు, రమేష్, లక్ష్మణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ శాస్త్రంలో 'అనన్య'కు 8 బంగారు పతకాలు




**జగిత్యాల మార్చ్ 24** :జగిత్యాల మండలం లక్ష్మీపూర్ చెందిన కూర్మచలం అనన్య న్యాయ శాస్త్రంలో 8 బంగారు పతాకాలను సాధించింది. ఈ మేరకు అదివారం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి ప్రియదర్శిని చేతుల మీదుగా న్యాయశాస్త్ర డిగ్రీ పట్టాతో పాటు 8 బంగారు పతకాలను అనన్య అందుకుంది. ఉస్మానియా యూనవర్శిటి పరిధిలోని ఆంధ్ర మహిళా సభ లా కళాశాలలో 2020-2023 వరకు బ్యాచిలర్ ఆఫ్ లా కోర్సు పూర్తి చేసింది. ఈ మేరకు న్యాయ శాస్త్రంలోని లేబర్ లా, కానిస్టిట్యూషనల్ లా, అడ్మినిస్ట్రేటివ్ లా, ఫ్యామిలి, లా, లా ఆఫ్ జూరిస్ప్రిడెన్స్ విభాగాలతో పాటు ఎల్ఎల్బీ ఫస్ట్ ఇయర్, ఎల్ఎల్బి సెకండ్ ఇయర్, 2020-2023 బ్యాచ్ లో అత్యుత్తమ విద్యార్థినిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు కళాశాల యజమాన్యం 8 బంగారు పతకాలతో సత్కరించింది. అనన్య తండ్రి కూర్మచలం వేణుమాధవ్ జగిత్యాల జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది కాగా, తల్లి పుష్పలత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. అనన్య భర్త గొనెపట్ల అజయ్ రెడ్డి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా అనన్య మాట్లాడుతూ, న్యాయశాస్త్రంలో అత్యుత్తమ స్థాయికి ఎదిగేందుకు, సామాన్యుడికి సత్వర న్యాయం కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. అనన్యకు బంగారు పతకాలు రావడం పట్ల లక్ష్మీపూర్ వాసులతో పాటు జగిత్యాల కోర్టు న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులుఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసారు.

# రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించినడాక్టర్ జీ చిన్నారెడ్డి, ఏఐసిసి కార్యదర్శి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



**పెబ్బేరు, మార్చి 24,**
పెబ్బేరు మండల రంగా పురం గ్రామంలో బారాస పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరాడం జరిగింది,ఎంపిటిసి సభ్యురాలు రామచంద్రమ్మ గోవింద్, కొండారెడ్డి,వాసుదేవా రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి రెడ్డి సాయమ్మ గారి ఆధ్వర్యంలో 100 మంది డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో హలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరి సమన్వయంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి దోహదపడాలని, ఎల్లవేళలా మీకు అందుబాటులో అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు ఏఐపీసీ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, మన్యం, కంచరాపల్లి శశిధర్ రెడ్డి,హరిబాబు మహేశ్వర్ రెడ్డి, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, పాతపల్లి శేఖర్,ఆశన్న నాయుడు తిరుపతయ్య భరత్ కుమార్, విద్దే శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూతనందించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు



**పెబ్బేరు, మార్చి 24, :** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటస్వామి భార్య అనారోగ్యంతో చనిపోయిన విషయం హరి కుమార్ రెడ్డి ద్వారా తెలుసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపీసీ కోఆర్డినేటర్ మృతురాలి కుటుంబానికి భరోసానిస్తూ దాహన సంస్కారాల కర్చు నిమిత్తం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణయ్య ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

## గుండ్రాతి ఎల్లన్న గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన,డా. జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సాదరంగా ఆహ్వానించిన జి.ఎల్లన గౌడ్ గారి కుటుంబ సభ్యులు

**పెబ్బేరు, మార్చి 24, :** పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ సీనియర్ రాజకీయ విశ్లేషకులు గుండ్రాతి ఎల్లన్న గౌడ్ గారిని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి, వారి కుటుంబ సభ్యులు సాదరంగా



ఆహ్వానించి డాక్టర్ జి చిన్నారెడ్డిని జిల్లా, మండల,టౌన్ అధ్యక్షులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన తేనెటి విందులో పాల్గొని,ఎల్లన్న గౌడ్ గారితో మాట్లాడుతూ తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్, గారి కుమారుడు ఎల్లన్న గౌడ్ గారి కుమారుడు జి నరసింహ గౌడ్, వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ







**చందానగర్ మార్చ్ 24,**
చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం లో గల శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ మల్లన్న స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొనారు.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాలా హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, బాబు మోహన్ మల్లేష్,వై, శ్రీనివాస్ యాదవ్ , గోపి ,బీమమ్మ ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా.. శ్రీ శ్రీ శ్రీ "మల్లికార్జున స్వామి వారి కల్యాణం"





**చందానగర్ మార్చ్ 24,**
చందానగర్, హాఫిజ్ పెట్ డివిజన్ లోని గంగారం విల్లేజ్ లో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ చందానగర్, గంగారం శ్రీ మల్లికార్జున దేవస్థానంలో మల్లన్న కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆ దేవుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర విభాగం అధ్యక్షులు అందుల కుమార్ యాదవ్ వై శ్రీనివాస్ యాదవ్ వై రాజేష్ యాదవ్,వై,శ్యామ్ సాయి యాదవ్,రాజు,మల్లేష్ తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీలో జమ్మికుంట వాసికి అంతర్జాతీయ పురస్కారం

**– మైసూర్ లో పురస్కారం ప్రదానం**




**జమ్మికుంట, మార్చి 24 :**
కర్ణాటక రాష్ట్రంలోని, మైసూర్ లో జరిగిన "31వ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ" కన్వెన్షన్ లో, జమ్మికుంట వాసి ఫోటో గ్రాఫర్ అరుణ్ కుమార్ వడ్లూరికి పురస్కారం ప్రదానం చేశారు. ఫోటోగ్రఫీ కి సంబంధించిన ప్రశంస పత్రాన్ని, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ ప్రెసిడెంట్ ఆదిత్ అగర్వాల్, సెక్రటరీ బి.కే. సింహా, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ సిఆర్, కోశాధికారి సుమన్ సాహా అందజేశారు. ఈ కార్యక్రమమును "యూత్ ఫోటోగ్రఫీ ఆఫ్ సొసైటీ బెంగళూరు" వారు మైసూర్ లో నిర్వహించారు.

Owner, Editor, Printed & | RNI NO : TELTEL/2023/86487 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com